# పిల్లల ఎదుగుదలకు ఆల్బెండజోల్

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు శ్రీహరి, అనిరుధ్‌రెడ్డి, పర్ణికారెడ్డి, మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌లో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న కలెక్టర్ విజయేందిర

విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పాలమూరు, జూన్ 20 : విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం అవసరమని, ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులకే చదువు చక్కగా అర్థమవుతుందని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాడ్రన్ హైస్కూల్‌లో నిర్వహించిన నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శంకర్, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బాలుయాదవ్, హెచ్‌ఎం దత్తు, వైద్యసిబ్బంది ఉన్నారు.

**జడ్చర్లలో..**

జడ్చర్ల, జూన్ 20: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాదేపల్లి ఉన్నత పాఠశాలలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు. సమావేశంలో ఎంఈవో మంజులాదేవి, డాక్టర్లు శివకాంత్ ఉన్నారు.

**పిల్లల అప్రమత్తంగా ఉండాలి**

భూత్పూర్,జూన్ 20 : పిల్లల ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. గురువారం నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీలో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీవోఎన్‌డీ అధికారి డా.సంధ్యాకిరణ్మయి, డాక్టర్ అబ్దుల్‌రబ్బు, సూపర్‌వైజర్లు యాదమ్మ, సుధాకర్, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

**బాలానగర్ మండలంలో..**

బాలానగర్, జూన్ 20: నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం బాలికల ఉన్నత పాఠశాల, బాలికల గురుకులంతో పాటు, ఆయా పాఠశాలల్లో మాత్రలు పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి బాబూరావు, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఊట్కూర్‌లో..**

ఊట్కూర్, జూన్20: నులి పురుగు నివారణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని పెద్దజట్రం ఎంపీటీసీ కిరణ్ కుమార్, పీహెచ్‌సీ వైద్యురాలు భవాని అన్నారు. గురువారం ఆయా పాఠశాల విద్యార్థులకు మాత్రలు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు గురునాథ్, లక్ష్మారెడ్డి, నర్సింగప్ప, గోపాల్ పాల్గొన్నారు.

**అడ్డాకులలో..**

మూసాపేట(అడ్డాకుల), జూన్ 20 : నులిపురుగుల నివారణ మందులను మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున రెడ్డి, ఎంపీటీసీ రంగన్నగౌడ్, సీహెచ్‌వో భాస్కర్ పాల్గొన్నారు.

**చిన్నచింతకుంటలో..**

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), జూన్ 20 : ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్యా బోధనతో పాటు తదితర సౌకర్యాలభిస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలో దమగ్నాపూర్ పాఠశాలలో ఎమ్మెల్యే విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసి అనంతరం దుస్తులు పంపిణీ చేశారు.

**మక్తల్ మండలంలో..**

మక్తల్, జూన్ 20: ప్రతి విద్యార్థికి నులిపురుగుల మాత్రలను విధిగా అందించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చెప్పారు. మక్తల్ లో ప్రభుత్వ పాఠశాలలో మాత్రలను ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులకు వేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది, వైద్య బృందం పాల్గొన్నారు.

**నారాయణపేట మండలంలో**

నారాయణపేట, జూన్ 20: ప్రతి విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలు మింగాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి సూచించారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఐవో బాలాజీరావు, ఎంపీహెచ్‌ఈవో గోవిందరాజు, ఏఎన్‌ఎంలు సువిశేషమ్మ, వైజయంతిమాల పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ మండలంలో..**

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జూన్ 20: ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల పిల్లల్లో ఆరోగ్యవంతమైన ఎదుగుదల ఉంటుందని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. గురువారం పాతపాలమూరు పీహెచ్‌సీలో నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరై, డీఎంహెచ్‌వో కృష్ణతో కలిసి పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో డా.శంకర్, డా. రఫీక్, చంద్రబోస్, వైద్యులు, ఏఎన్‌ంలు ఉన్నారు.

**నవాబ్‌పేటలో..**

నవాబ్‌పేట, జూన్20: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్‌గౌడ్, వైద్యాధికారి డా.నరేశ్ చంద్ర, జీహెచ్‌ఎం నాగ్యానాయక్, ప్రిన్సిపల్ మాధవి, హెచ్‌ఎం రాంచంద్రయ్య పాల్గొన్నారు.

**మాగనూర్‌లో..**

మాగనూర్, జూన్ 20 : మండల కేంద్రంతో మండలంలోని గ్రామాల్లో ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నాగజ్యోతి సూపర్‌వైజర్ వెంకటేశ్, యాదమ్మ ఉన్నారు.

**నారాయణపేట మండలంలో..**

నారాయణపేట రూరల్, జూన్ 20 : పేట మండల పరిధిలోని సింగారం, జాజాపూర్, కొల్లంపల్లి, కోటకొండతో పాటు తదితర గ్రామాల్లో గురువారం నులిపురుగుల నివారణ కోసం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు,ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

**మరికల్ మండలంలో..**

మరికల్, జూన్20: విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఎంపీటీసీ గోపాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు మాత్రలు వేశారు. కార్యాక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

భూత్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్..

జడ్చర్లలోని బాదేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నారాయణపేటలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలువేస్తున్న పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

అడ్డాకులలో మాత్రలను విద్యార్థులకు వేస్తున్న ఎంపీపీ నాగార్జునరెడ్డి

నవాబ్‌పేట కేజీబీవీలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేస్తున్న ఎంపీపీ అనంతయ్య

## సీబీఆర్‌టీ పద్ధతిలో హాస్టల్‌వార్డెన్ పరీక్షలు

- కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 20: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ ఆధారంగా సీబీఆర్‌టీ పద్ధతిలో హాస్టల్ వార్డెన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గురువారం మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ నెల 24 నుంచి 29 వరకు ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖలో వసతిగృహ సంక్షేమ అధికారి గ్రేడ్-1, గిరిజన సంక్షేమశాఖ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ, బీసీ సంక్షేమ శాఖలో వసతిగృహల అధికారి గ్రేడ్-2, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయంలో వార్డెన్‌గ్రేడ్-1, 2 మ్యాట్రన్ గ్రేడ్-1,2 మహిళాశిశు సంక్షేమ శాఖ చిల్డ్రన్ హోంలో లేడి సూపరింటెండెంట్ పోస్టులకు జనరల్ రిక్రూట్‌మెంట్ ద్వారా 581 ఖాళీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నెం.25/2022న నోటిఫికేషన్ ద్వారా జారీ చేసిన పోస్టులను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థు లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూ చించిన నియమాలను తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు పరీక్షకు హాజర య్యే ముందు కమీషన్ వెబ్‌సైట్ https:// www.digialm.com: 443//online Assessment/index. html ?1222 @@M2లో మాక్‌టెస్ట్ లింక్‌ను ఉపయోగించి ప్రాక్టీస్ చేయాలని సూచించారు.

## పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

జడ్చర్ల, జూన్ 20: జడ్చర్ల నియోజకవర్గంలోని పంచాయతీరాజ్, ఇరిగేషన్ శా ఖల అధికారులతో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్చర్ల నియోజకవర్గంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులపై రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణాలపై, చెరువులు, కుంటల అంశంపై చర్చించారు. పంచాయతీరాజ్ పరిధిలో బీటీరోడ్డు లేని గ్రామాలకు రోడ్లు వేయడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీరాజ్ పరిధిలోని పలు రోడ్లనుఅంటే దాదాపు 160 కిలోమీటర్ల రోడ్డును ఆర్‌అండ్‌బీకి బదిలీ చేసేందుకు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి అన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్ఈ శ్రీనివాసులు, డిప్యూటీ ఈఈ విజయశేఖర్, కల్వకర్తి డిప్యూటీ ఈఈ దుర్గాప్రసాద్, జడ్చర్ల ఏఈ జవహర్‌బాబు, మిడ్జిల్ ఏఈ అశ్రిత్, ఏఈ ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

## వైద్యసేవల పట్టికను అందుబాటులో ఉంచాలి

తనిఖీలో పాల్గొన్న జేడీ మోతీలాల్‌నాయక్

నారాయణపేట టౌన్, జూన్ 20: ప్రతి ప్రైవేటు దవాఖానలో వైద్య సేవలకు సంబంధించిన పట్టికను అందుబాటులో ఉంచాలని రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందం జేడీ మోతీలాల్‌నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లాలోని పలు ప్రైవేటు వైద్యశాలను రాష్ట్రస్థాయి టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యసేవలకు సంబంధించిన పట్టికలో సర్వీసుకు తీసుకు నే చార్జీలను పొందుపర్చాలన్నారు. ప్రతి దవాఖానలో ఫైర్ సేఫ్టీ, బయో సేఫ్టీ ప్రమాణాలను పాటిస్తూ రికార్డులు నిర్వహించాలన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం-2010 నియమ నిబంధనలను తప్పకుండా అమలు పర్చాలన్నారు. కార్యక్రమంలో బృందం ఏవో శ్రీనివాస్, ఎస్‌వో కోటేశ్వర్‌రావు, ఏఎస్‌వో విజయ్‌సాగర్, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, ఎంహెచ్‌ఎన్‌పీవో శైలజ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగుపై నిఘా ఉంచాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

- అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

నారాయణపేట, జూన్ 20: జిల్లాలో గంజాయి సాగుపై నిఘా ఉంచాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నార్కోటిక్ కంట్రోల్‌పై సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఎక్కడైనా మాదక ద్రవ్యాల సమాచారం తె లిస్తే కఠినంగా వ్యవహరించాలన్నారు. కా ర్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి జయభాస్కర్‌రెడ్డి, డీఎస్పీ లింగయ్య, రవాణాశాఖ అధికారి మేఘాగాంధీ, వ్యవసాయ శాఖ అధికారి జాన్‌సుధాకర్, ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలి

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జూన్ 20 : విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగితేనే ఫలితాలు సాధించవచ్చని పోలీసు అధికారులు పేర్కొన్నారు. గురువారం ఎస్పీ జానకి దరావత్ ఆదేశాల మేరకు బండర్‌పల్లిలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో సురక్ష పోలీసు కళా బృందం, మానవ అక్రమరవాణా నిరోధక విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT:: MAHABUBNAGAR**
**A.S.NO. 33 OF 2023**
**BETWEEN:-**
Smt. Gouthapur Madhavi ....Appellant/Plaintiff
**And**
Badam Prakash @ B.L.Prakash & Another ... Respondents/Defendants
To,
**Badam Prakash @ B.L.Prakash, S/o. B. Laxminarayana, Age: 48 years, Occ: Nil, C/o. Laxmi Narasimha Rice Mill, Badepalli village, Jadcherla Mandal, Mahabubnagar District.**
Take notice that the above named Appellant filed an appeal against the judgment and decree dated **30-06-2023** in O.S.No.**279 of 2013** on the file of Additional Senior Civil Judge, Mahabubnagar against you and another and the same is posted on **11-07-2024** for your appearance. You have to appear either by person or through pleader on the above said date on **11-07-2024** at 10.30 A.M., otherwise, the case may be proceeded exparte.The suit property: Plot No.1 adm.472 Sq. Yards in Sy.No.61/1 in Block No.9 of Badepally Village & Grampanchayat, Jadcherla Mandal, Mahabubnagar Dist. bounded by: **East:** 22' road, **West:** Road leads to Signalgadda to old bus Stand, **North:** House of Others and **South:** 10' road.
***"By the order of the court"***
**Sri.M. Achutha Reddy, M.Saroj Reddy**
Advocates,
F#6, Fortune House, Sreerampark, Road No. 8, Banjara Hills, Hyderabad-500034.
Cell: 99596 64909

## 25నుంచి అంబేద్కర్ డిగ్రీ ప్రయోగ పరీక్షలు

పాలమూరు, జూన్ 20: స్థానిక అంబేద్కర్ డిగ్రీ మొదటి సంవత్సరం సైన్స్ చదువుతున్న విద్యార్థులకు సెమిస్టర్1 ప్రయోగ పరీక్షలు ఈనెల 25 నుంచి ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ డా.పద్మావతి, రీజినల్ కోఆర్డినేటర్ డా.సత్యనారాయణగౌడ్ తెలిపారు. డిగ్రీ కళాశాల షాద్‌నగర్, కల్వకుర్తి, నర్సిరెడ్డి కళాశాల నారాయణపేట, కొం డనాగుల ఉమామహేశ్వర డిగ్రీకళాశాల, జడ్చర్ల డిగ్రీకళాశాల, ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల, ఎంవీఎస్ కళాశాల విద్యార్థులకు మాత్రమే నిర్వహిస్తామని తెలిపారు. హాజరయ్యే విద్యార్థులు మ్యానువల్ పుస్తకాలు, ఫీజులు చెల్లించిన రసీదులు, హాల్‌టికెట్లు, ఐడీకార్డులు తప్పక తీసుకురావాలని సూచించారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**ఉద్యోగ అవకాశం**
★**NBFC** కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం **15K** నుండి **20K** వరకు ఇవ్వబడును. సం.ప్ర. **8660148086, 9590125555.**
**NT-MBNR**

**EDUCATION**
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
**NT-333727**

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మక్తల్, జూన్ 20: ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే సుఖ సంతోషాలతో ఉంటారని హెడ్ కానిస్టేబుల్ బలరాం అన్నారు. మండలంలోని పారేవులలో పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు గంజాయి, డ్రగ్స్, మద్యం, గుడుంబా, గుట్కాలు మొదలగు వాటికి బానిసై ఆరోగ్యం దెబ్బతిని ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. కార్యక్రమంలో కళాజాత బృందం సభ్యులు సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి విద్యార్థులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ని కలిసిన ఎమ్మెల్యే

మక్తల్, జూన్ 20: నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను గురువారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలెక్టరేట్‌లో కలిశారు. పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

### పేట కలెక్టర్‌ను కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్

నారాయణపేట టౌన్, జూన్ 20: నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను గురువారం కలెక్టరేట్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ వనజగౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ భర్త ఆంజనేయులు గౌడ్ ఉన్నారు.

### శ్రీశైలం, సజనాపూర్‌కు బస్సు ప్రారంభం

నారాయణపేట రూరల్, జూన్ 20: పేట ఆర్టీసీ డిపో నుంచి గురువారం శ్రీశైలానికి డీలక్స్‌బస్సు, దామరగిద్ద మండలం సజనాపూర్ గ్రామానికి నూతన పల్లెవెలుగు బస్సు సర్వీసును నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌ఎం శ్రీదేవి, పేట డీఎం లక్ష్మీసుధ, ఏఎం అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

### రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జడ్చర్ల, జూన్ 20: జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్ దగ్గర గల 132/33కేవీ సబ్‌స్టేషన్ మేయింటెనెన్స్ పనులు చేస్తున్నందున ఈనెల 22న శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ జడ్చర్ల ఏడీఈ శ్రీనివాసులు గురువారం ప్రకటనలో తెలిపారు. పోలేపల్లిలోని ఫార్మా సెజ్ అన్ని కంపెనీలతో పాటు మండలంలోని 33/11 సబ్‌స్టేషన్లు కావేరమ్మపేట, పోలేపల్లి, గంగాపూర్, కొండేడు, కోడ్గల్, సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

### కళాశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

పాలమూరు, జూన్20: జిల్లా వ్యాప్తంగా పాఠ్యపుస్తకాల పంపిణీ కొనసాగుతోందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్‌సుమన్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నుజ్హత్, అధ్యాపకులు మాధురి, కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్, అలీ కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యోగాసనాలు వేస్తున్న సాధకులు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 20 : నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంత భిస్తుందని సుత్రభాత్ హెల్త్ క్లబ్ కన్వీనర్ పాండురంగం, భారత వికాస్ పరిషత్ అధ్యక్షుడు భూషణ్‌పాండే అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్, సాధకులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో రమేశ్‌చందర్, ప్రశాంత్, శంకరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**నేటి నుంచి శిక్షణ తరగతులు**

జిల్లాకేంద్రంలోని ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలోని శ్రీ వాసవీ ఫంక్షన్‌హాల్ బ్రాహ్మణవాడిలో శుక్రవారం నుంచి వ చ్చే నెల 1వ తేదీ వరకు యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకు లు గురువారం ప్రకటనలో తెలిపారు.

## అభివృద్ధికి అందరూ సహకరించాలి

- మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీహరి

తాగునీటి సమస్యపై ఎమ్మెల్యేకు వివరిస్తున్న 8వవార్డు కౌన్సిలర్ ప్రసన్న

మక్తల్, జూన్ 20: నూతనంగా ఏర్పడ్డ మక్తల్ మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధికి మున్సిపల్ కార్యవర్గంతో పాటు ప్రతి ఒక్కరూ సహకరిస్తే అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నా న ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మక్తల్ మున్సిపల్ చైర్పర్సన్ పావని అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కౌన్సిల్ సాధారణ స మావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మున్సిపల్ ఎజెండాను ప్రారంభించారు. మక్తల్‌లో సంత నిర్వహించేందుకు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కలెక్టర్‌ను కోరగా కలెక్టర్ స్పందించి, త్వరలోనే భూమిని కేటాయిస్తామన్నారని తెలిపారు. 150 పడకల దవాఖాన నిర్మాణానికి మూడు స్థలాలను పరిశీలించామని, త్వరలోనే ఏకాభిప్రాయంతో నిర్మాణం చేపడతామన్నారు.

**తాగునీటి సమస్యను పరిష్కరించాలి**

గురువారం మక్తల్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగినటువంటి సాధారణ సమావేశంలో ఎజెండా ప్రారంభించిన సమయంలోనే 8వ వార్డు కౌన్సిలర్ ప్రసన్న తమ వార్డులో తాగునీటి సమస్య తీవ్రస్థాయిలో ఉన్న విషయాన్ని చైర్మన్‌కు వాటర్ సిబ్బందికి, నీటిపారుదల శాఖ అధికారులకు తెలియజేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ప్రస్తుతం కొత్త గార్లపల్లి గ్రామం మున్సిపాలిటీలో కలిసినప్పటికీ రికార్డుపరంగా ఊట్కూరు మండలంలో ఉందని, దీనివల్ల వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యను ఎలా పరిష్కరిస్తారని కౌన్సిలర్ ప్రశ్నించారు. గార్లపల్లిలో అంగన్‌వాడీ కేంద్రం ఉన్నప్పటికీ వినియోగంలో లేదని, వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మె ల్యే అన్ని సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో 45 అంశాలను ఆమోదించారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిల, పురపాలక కమిషనర్ భోగేశ్వర్, కౌన్సిలర్లు శ్వేతా రెడ్డి, ఇర్ఫాన సుల్తానా, రాధిక , ప్రసన్న, చీరాల సత్యనారాయణ, నర్సింలు, మొగులప్ప, రాములు తదితరులు ఉన్నారు.

### గిట్టుబాటు ధరలచట్టం తీసుకురావాలి

నారాయణపేట టౌన్, జూన్ 20: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం తీసుకురావాలని రైతు సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి సాగర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మారుతున్న వాతావరణం- వ్యవసాయ ప్రణాళిక అనే అంశంపై జిల్లా సదస్సుకు ఆయన ముఖ్యవక్తగా హాజరయ్యారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లాకార్యదర్శి అంజిలయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.

### ర్యాంకర్‌కు సన్మానం

జడ్చర్ల టౌన్, జూన్ 20: మండలంలోని పెద్ద ఆదిరాల జెడ్పీ హైస్కూల్‌లో చదివిన గుట్టకాడితండాకు చెందిన విద్యార్థి జర్పుల రాకేశ్ జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో జాతీయ స్థాయి ఎస్టీ కేటగిరిలో 1556వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా గురువారం పెద్ద ఆదిరాల హైస్కూల్‌లోరాకేశ్ ను ఉపాధ్యాయులు సత్కరించారు. క్రార్యక్రమంలో హెచ్‌ఎం నర్సింలు, ఉపాధ్యాయుడు మధు ఉన్నారు.

### ఎన్టీఆర్ కళాశాలలో జాతీయ విద్యా విధానంపై కార్యశాల

పాలమూరు, జూన్ 20:స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ క ళాశాలలో గురువారం ఐక్యూఏసీ ఆధ్వర్యంలో ఉన్నత వి ద్యాసంస్థల్లో జాతీయ విద్యావిధానంపై ఒక రోజు కార్యశా ల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.విజయలక్ష్మీ, అకాడమిక్ కో ఆర్డినేటర్ లావణ్య, వైస్‌ప్రిన్సిపాల్ డా.గంగాధర్, అమీనాముంతాజ్ పాల్గొన్నారు.

### మానసిక దివ్యాంగులకు ఆర్థికసాయం

జడ్చర్ల టౌన్, జూన్20 : ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జడ్చర్లలోని అనురాగిణి ఆశ్రమంలో మానసిక వికలాంగులకు స్వెటర్లు, మ్యాట్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కామ్రేడ్ తారక్‌నాథ్ వర్ధంతి సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని యూనియన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల, బాదేపల్లి, బాలానగర్, రాజాపూర్ పాల్గొన్నారు.

### ఎల్‌వోసీ అందజేత

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 20: మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సద్దలగుండుకు చెందిన ఫర్హానాబేగం హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్నది. ఆమె వైద్యఖర్చుల నిమిత్తం రూ. లక్షా 30వేల ఎల్‌వోసీ కాపీని గురువారం ఎమ్మెల్యే యె న్నం శ్రీనివాస్‌రెడ్డి తన క్యాంప్ కార్యాలయం లో ఫర్హానాబే గం భర్త షేక్ అబీబ్‌కు అందజేశారు.

### వాయిదాపడ్డ పశువులసంత వేలం

దేవరకద్ర, జూన్ 20 : ప్రతి బుధవారం నిర్వహించే సంతకు గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్లసంతను కుర్వ రాంపాండు రూ.17లక్షల5వేలకు కైవసం చేసుకున్నాడు. దీంతో పశువుల, కూరగాయల సంత వేలంలో పంచాయతీకి సరైన ఆదాయం రాకపోవడంతో వాయిదా వేసినట్లు ప్రత్యేకధికారి రవీంద్రనాథ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

### ఎంపీ మల్లు రవికి సన్మానం

భూత్పూర్, జూన్ 20 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన అనంతరం గురువారం అలంపూర్‌కు వెళ్తుండగా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి సన్మానం చేశారు. జోగుళాంబ అమ్మవారి దర్శనం కోసం వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, హర్యానాయక్, విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మూసాపేట(అడ్డాకుల), జూన్ 20 : మండలంలోని పెద్ద ముగన్‌ల్‌చేడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అక్బర్ (35) అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. విషయం స్థానిక నాయకులు జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డికి తెలియజేయడంతో అతని మృతికి సంతాపం తెలియజేస్తూ రూ.10వేలు ఆర్థికసాయం బీఆర్ఎస్ నాయకులతో పంపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రయ్య, శ్రీరాములు, మా జీ ఎంపీటీసీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### గొర్రెల కాపరులకు డీడీలు వాపసు ఇవ్వాలి

నారాయణపేట, జూన్ 20: గత ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ కింద గొర్రెల కాపరులు ఒక్కొక్కరు చెల్లించిన రూ.43,750ల డీడీలను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్ అన్నారు. గురువారం పట్టణంలోని పశుసంవర్ధకశాఖ కార్యాలయం వద్ద సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సం ఘం జిల్లా నాయకులు కనకప్ప, అంజప్ప, గోవిందు, వెంకటప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

జడ్చర్ల టౌన్, జూన్ 20: మండలంలోని గంగాపూర్ హైస్కూల్‌లో హెల్పింగ్ హండ్రెడ్ యూత్ ఆధ్వర్యంలో గురువారం పేద విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హండ్రెడ్ యూత్ సభ్యుడు సంతోష్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు. అలాగే పదిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.లక్ష నగదు పురస్కారం అందిస్తున్నామన్నారు.